# వారే
# మన శ్రీకృష్ణులు

రచన
హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు

# Wahi Hamara Krishan

BY

Hazrat Mirza Basheeruddin Mahmood Ahmad

Khalifatul Masih IInd[ra]

(Telugu Translation)

© Islam International Publications Ltd.

**Published in India in 2018 By Nazarat Nashr-o-Isha'at**
Sadr Anjuman Ahmadiyya Qadian. 143516-Punjab, India
Printed at Fazl-e-Umar Printing Press Qadian.
**Copies: 2000**
**For further information Please Visit:**
www.alislam.org | www.ahmadiyyamuslimjamaat.in | www.mta.tv
Feedback : www.ahmadiyyamuslimjamaat.in/feedback
**/IslamInIND /IslaminIND /+IslaminIndia /islaminindia /c/islaminindia**
**official blog: www.lightofislam.in**

**Noor-ul-Islam Toll Free Number 1800-3010-2131**

(9:30am to 10:30pm)

**Muslim Television Ahmadiyya International**

**(www.mta.tv)**

Satellite: Asia sat 7s, Degree:105.5 East, Frequency 3760 Symbol Rate: 26000 FEC:Auto C.Band 4 feet Dish Antenna

EutelsatE70B, Degree:70°East, Frequency:11211, Symbol Rate:5111, Polarization-HorizontalQPSK-1/2, KU Band 2 feet Dish Antenna

# వారే మన
# శ్రీ కృష్ణులు

☼

రచన

**హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్**

**ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్హు**

☼

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

☼

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్
సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

# Ware Mana Sri Krushnulu

Telugu Rendering of

# Wahi Hamara krishan (Urdu)

Written By
Hazrat Mirza Bashiruddin Mahmood Ahmad [rz]
Khalifatul Masih II

Translated from Urdu to Telugu By
Hafiz Syed Rasool Niyaz
Revised By
Muhammad Mira Muhiuddin
Wangalapudi-A.P.

1st Telugu Edition Published in India : 2018
Copies : 2000

Printed at : Fazl-e-Umar Printing Press
Harchowal Road Qadian

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ఇతర వివరాలకు సంప్రదించగలరు
www.ahmadiyyamuslimjamaat.in

اَعُوْذُ بِاللّٰہِ مِنَ الشَّیْطٰنِ الرَّجِیْمِ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْم

**సంరక్షకుడైన అల్లాహ్ దయానుగ్రహముతో**

# వారే మన శ్రీ కృష్ణులు

ప్రియమైన హిందూ సోదరులారా! మనం ఒకే దేశములో నివసించుచూ, సాధారణంగా ఒకే భాష మాట్లాడుతాము. దేవునిచే సృష్టించబడిన సూర్యచంద్రులు మనందరికి కాంతిని భేదం లేకుండా పంచుచూ వున్నాయి. లోకాన్నంతటిని రాత్రి ఆవహించుకొన్నప్పుడు మనలోని ఆలోచనా శక్తి మనలను విడిచిపెట్టును. పగలు మొత్తం పని చేసిన మన శరీరం అలసటచే అచేతనంగా పడివుంటుంది. అప్పుడు దేవదూతలు తమ ప్రేమ పూర్వకమైన రెక్కలు తెరిచి మన సేద తీరుస్తుండును. వారు (దేవదూతలు) వీరు హిందువులని, వీరు ముస్లిములని తేడాగా చూడరు. హిమాలయ పర్వతముపై కురిసిన మంచు వేసవిలో కరిగి నదుల నీటిని వాటి అంచుల వరకు పెంచినప్పుడు, అందమైన గంగా, మధురమైన జమునా ఎగిసిపడుచున్న నీటితో ఎండిపోయిన పొలాలలో పారినప్పుడు ఎవరు ముస్లిములు ఎవరు హిందువులని చూడవు. మలినములను అగ్ని ఎలా కాల్చి బూడిద చేసి శుభ్రం చేస్తుందో అలాగే మానవులలోని చెడును విజ్ఞానమనే సమిధులతో తొలగించి నరకాగ్ని దరి చేరకుండా వారిని పునీతులను చేయడానికి ఉపయోగ పడుతుంది. హిందూ ఆకుకూరను ముస్లిం కూరను

ఉడికించడంలో అగ్ని తేడా చూపదు. దేవుని కృపలో మనపై ఎలాంటి భేదము లేనప్పుడు అతణ్ణి ప్రేమించడంలో మనమెందుకు తేడా చూపాలి. స్వంత తండ్రి, మారు తండ్రి ప్రేమలో తేడా వుండవచ్చును. కాని తండ్రిని ప్రేమించుటలో పిల్లలు తేడా ప్రదర్శించలేరు. వారు పరస్పరం జగడమాడవచ్చును, కాని తమ తండ్రిని, తమ తల్లిని గాఢంగా ప్రేమించుటకు ప్రయత్నింతురు.

మనం మన పరస్పర వివాదములతో మన దేవుణ్ణి మరచిపోవుట ఎంత వరకు సమంజసం! మన పాపములను అతను (దేవుడు) గమనించిన తరువాత అతడు మనలో ఎలాంటి భేదము చూపలేదని కూడ మనం ఆలోచించము. అతని ఉపకారములను అనుభవించినను అతనితో మనమెందుకు తేడా చూపాలి? అవివేక పిల్లలు పరస్పరం జగడమాడుతున్నప్పుడు తల్లి ఒక్క పిలుపును విని ఒకరు మరొకరి చొక్కా విడిచి తల్లి వైపు పరుగెత్తుతారు. సహజంగానే స్వేచ్ఛకు అలవాటు పడిన అడవి పావురం కూడ తనకు గింజలు చల్లేవాని పిలుపు విని తన స్వేచ్ఛను కూడ లెక్క చేయక అతని వైపు పరుగెత్తుతుంది. ఇరుకైన పంజరం నుండి తప్పించుకొని ఎగిరే స్వేచ్ఛను కూడ వీడుతుంది. ఎందుకంటే గింజలు చల్లే వాని వైపు అది ఆకర్షింపబడుతుంది. ఓ ప్రియమైన హిందూ సోదరులారా! సర్వ జనులు ఏకమగుటకు ఇచ్చిన పిలుపు వైపునకు ఎందుకు మీరు దృష్టి సారించరు? అది ఒక ముస్లిం నోట వెలువడి నందుకు మాత్రమేనా? కాని దేవుని వైపు నుండి వచ్చు వస్తువు ఏదియును పరిమితం కాదని మీరు మరచిపోయారా? హిందూ, ముస్లిం, క్రైస్తవుడు అను నామములు అన్నియు మానవులు పెట్టుకొన్నవే. దేవుడు ఒకరిని (సంస్కర్తగా) ఎన్నుకొన్నప్పుడు అన్ని బంధనముల నుండి అతణ్ణి

విడిపించును. అతడొక ప్రత్యేక జాతికి చెందిన వాడు కాదు. ప్రతి జాతి అతనిదే అగును, అతడు అందరి వాడగును.

ఓ హిందూ సోదరులారా! ఇదే విధముగా ఈ కాలపు అవతారుడు ఒక జాతికి సంబంధించినవాడు కాదు. ముస్లిముల మోక్ష సందేశము తెచ్చినందున అతడు మహ్దీ, క్రైస్తవుల మార్గదర్శనము కొరకు అతడు సందేశము తెచ్చినందున అతడు ఈసా అయ్యెను. ఓ హిందూ సోదరులారా! మీ కొరకు అనగా హిందూ సోదరుల కొరకు దైవ ప్రేమానురాగ కానుక తెచ్చినందుకు అతడు కల్కి అవతారుడు కూడ.

మీరు ప్రాచీన సత్యవంతుల సంతానము. మా తాత ముత్తాతలు అన్నిటికంటే ప్రాచీన సాంప్రదాయము కలిగియుండిరని మీకు గర్వము వుండి వుండవచ్చు. మీరెటువంటి తత్వమును ప్రవేశపెట్టుతారనగా దాని కంటే రాబోవు జ్ఞాన తత్వమును అంగీకరించుటకు మీరు సంసిద్ధంగా లేరు. కాని మీరు ఆ గతించిన పూర్వీకుల శరీరములను చావు పుట్టుకలు లేనటువంటి దేవుని తరపున ప్రసాదించబడు ఆత్మ లేనిదే సజీవంగా వుంచగలరా? గత పూర్వీకుల శరీరములలో ప్రాణమున్నంత వరకు అవి గౌరవించదగ్గవే కావచ్చు. మీ తల్లిదండ్రులను మీరు అధికంగా ప్రేమించి, గౌరవించి యుండవచ్చు. కాని వారు మృతి చెందినప్పుడు వారిని చితిపై పరుండబెట్టి కాల్చి వేస్తారు. కనుక ప్రాణమున్నంత వరకు వారు గౌరవించదగ్గ వారే. కావున మీరు గతించిన మీ వారిలో ప్రాణం పోయుటకు అనగా వారి స్మృతులను మరువకుండా వుండేటట్లు చేయుటకు గాను మీరెందుకు ప్రయత్నించరు?

దేవుడు ఒకరికి ఒక్కసారి గౌరవము ప్రసాదించినప్పుడు వారితో సదా అలాగే వ్యవహరించును. వారు అతని వైపు వెల్లి పుణ్య ఆత్మ

పొందినప్పుడు వారికి ఇతరులచే గౌరవము ప్రసాదించును. ప్రాచీన నాగరికత, ప్రాచీన సాంప్రదాయమునకు మీరు వారసులైనచో దేవునిచే పంపబడ్డ ఆ ఆత్మను అనుసరించుము. తద్వారా అతడు ఈ కాలపు సంస్కర్తగా ప్రపంచమునకు ప్రయోజనం కలిగించును.

ప్రియమైన సోదరులారా! మృతునిలో జీవితునిలో స్పష్టమైన తేడా యుండును. జీవితుడు కాలాగుణముగా అభివృద్ధి చెందుతాడు. కాని మృతుడు ఒకే స్థితిపై యుండును, తుదకు మురిగిపోవును. మీ నిర్లక్ష్యము వలన కాలము మీ సాంప్రదాయమునే కాక మీ మతమును కూడ ప్రభావితం చేయడం మొదలు పెడుతుంది. ఒక్క దేవుని బదులు మీలో ఎన్ని దేవతలు ఆవిర్భవించినవో గమనించగలరు. శ్రీ కృష్ణ, రామచంద్రులు కూడ ఏదేని దేవత ముందు తల వంచినట్లు మీరు తమ గ్రంథముల నుండి చూపగలరా? ఏదేని విగ్రహముపై తిలకం దిద్దుటకు కూడ వారు పోయినారా? వారు కూడ శివుని, పార్వతి [(1)] ముందు మోకరిల్లారా? దేవుణ్ణి విడిచి దైవేతరుల ముందు తల వంచే ఆలోచన మీలో ఎక్కడి నుండి వచ్చింది?

అందరి కంటే ఇష్టమైన అతనిపై మీకు ప్రేమ ఎందుకు తగ్గిపోయింది? యజమానుల స్థానం నౌకరులకు ఇచ్చినారు. దీనికి ఏదో ఒక కారణం యుండవలెను. శ్రీ కృష్ణులు, శ్రీ రామచంద్రులు చేయని పనులు మీరెందుకు చేయుచున్నారు? పవిత్ర అవతార పురుషులు అనుసరించని మార్గమును మీరెందుకు అనుసరిస్తున్నారు? జీవితం ప్రసాదించు తాజా విషయములను మీరు విడిచి పెట్టినారు. పాత శరీరమును పట్టుకొని ఆత్మను విడిచిపెట్టారు. గులాబి పుష్పము చెట్టుకు వున్నంత వరకు ఎంతో సువాసన వెదజల్లును, ఎంతో తాజాగా

యుండును, ఎంతో మృదువుగా, సున్నితముగా యుండును. కాని ప్రజలు దానిని తృంచి మెడకు లేదా తలపై వేలాడదీసినప్పుడు అది కొద్ది సమయములోనే వాడి పోయి ఎండిపోవును. దాని సువాసన కొద్ది సేపటికే మాయమైపోవును.

జీవితము ప్రసాదించే, తనని తాజాగా యుంచే సంబంధము తెగిపోయినందున కాక మరో కారణము ఇందుకు గలదా? ఓ ప్రియమైన సోదరులారా! ఇదే విధముగా తత్వజ్ఞానము, మతము మంచి విషయములే. జీవితమును ప్రసాదించే పరమాత్మతో అవి సంబంధము కలిగియున్నంత వరకు మాత్రమే వాటి అందము కనిపించును. పుష్పమును దాని మొక్క నుండి దూరము చేయగానే దాని అందమంతయు మసకబారును. ఆ నిజమైన పుష్పము వాస్తవానికి వస్త్రము లేదా కాగితముతో తయారు చేయబడిన పుష్పము వలె కూడ అందముగా వుండదు.

కనుక ఓ సోదరులారా! ఆధ్యాత్మిక జీవితము గురించి మీకు ఎదురైనదంతయు ఆ సత్సంబంధము మీ నుండి తెగిపోయినందున మాత్రమే ఎదురైనది. శ్రీ కృష్ణులు లేదా శ్రీ రామచంద్రుని వలె వారి తరువాత వచ్చిన వారు కూడ పరమాత్మతో సంబంధము కలిగియుండినచో దేవుని అత్యుత్తమ స్థానాన్ని వీడి విగ్రహాలు, దేవతల ముందు పవిత్ర ఋషుల సంతానము మోకరిల్లే పరిస్థితి ఎదురయ్యేది కాదు. ఎవరిని స్థుతించుటకు అల్లాహ్ తఆలా మనలను పుట్టించెనో అలా కాకుండా అతని కంటే తక్కువ స్థాయి గల అనగా స్థాయే లేనటువంటి వస్తువుల వద్ద తలవంచుట ఎంత విచారకరమైన విషయము. పైకి లేపేందుకు సృష్టించబడిన కనులు పాతాళం వైపు మోకరిల్లుచున్నవి. కాని ఎందుకు? మరో పరిష్కారము లేనందునా? కానే కాదు. ఇది అసాధ్యం. శ్రీ కృష్ణుని,

శ్రీ రామచంద్రుని సంతానము, సేవకులను దేవుడు వీడవచ్చునా? వీడనే వీడలేడు. అందుకే హిందువుల అభివృద్ధి, సంస్కరణ కొరకు కల్కి అవతారుణ్ణి పంపించాడు. శ్రీ కృష్ణుడు గతములోనే వార్తనందించిన ప్రకారము అతడు ఈ నిర్ణీత కాలములోనే అవతరించెను. అల్లాహ్ తఆలా ప్రత్యక్ష సంకేతములతో అల్లాహ్ తఆలా సజీవ, సర్వశక్తిమంతుడైన వాడని ప్రపంచానికి నిరూపించెను. ఇది ఎటువంటి సాక్ష్యమనగా దీనినెవరూ నిరాకరించలేరు. పరమాత్మను ప్రేమించదలచే ప్రతి వ్యక్తి ఇప్పుడు దీని ద్వారా దేవునితో భేటీ కావచ్చును. గతములో జరిగిన మునులు, ఋషులు పొందిన బహుమానములను అతడు పొందవచ్చును. మన దేవుడు ఒకరికిచ్చి మరొకరికి ఇవ్వకుండా యుండు లోభి కాడు. గతములో చేసిన దంతయు ఇప్పుడు చేయలేక యుండుటకు అతని నిధి పరిమితమైనది కాదు (అపారమైనది).

ఆ కల్కి అవతారునిగా పేర్కొనబడిన వారి నామము మిర్జా గులాం అహ్మద్. జిల్లా గుర్దాస్‌పూర్ (పంజాబ్ రాష్ట్రము) లోని ఖాదియాన్ అను గ్రామములో వారు జన్మించారు. దేవుడు వారి హస్తమున వేలాది మహిమలు చూపెను. వారి ద్వారా ప్రపంచమును మరల నీతి, నిజాయితితో పూరించదలచెను. వారిని విశ్వసించిన వారికి దేవుడు ఎంతో కాంతి ప్రసాదించును. వారి ప్రార్థనలను అల్లాహ్ ఆమోదించును. వారి సిఫారసు వలన ప్రజల బాధలను దూరము చేయును, గౌరవము ప్రసాదించును. మీరు కూడ వారి బోధనను చదివి కాంతి పొందవలెను. ఏదేని సందేహమున్నచో పరమాత్మతో ఇట్లు ప్రార్థన (దుఆ) చేయగలరు. ఓ పరమాత్మా! నీ వైపున అవతరించానని ప్రకటించుచున్న ఈ వ్యక్తి, తనను తాను కల్కి అవతారుడని (సంస్కర్త అని) అంటున్నాడు, తన ప్రకటనలో

వీరు సత్యులైనచో వారిని విశ్వసించే భాగ్యము మాకు అనుగ్రహించుము. వారిని విశ్వసించే విధముగా మాకు స్పష్టత కలిగించుము. పరోక్ష సంకేతములచే వారి సత్యముపై మీకు పరమాత్మ తప్పక నమ్మకము కలిగించినట్లు మీరు చూచెదరు. సత్యము స్పష్టమైనచో మీరు వారి ప్రకటనను అంగీకరించి, మిమ్ములను పుట్టించిన దేవునితో సంధి కుదర్చుకుంటారని వాగ్దానము చేసినచో సహృదయముతో మీరు నన్ను (అహ్మదియ్య సంస్థ ఖలీఫాను) సంప్రదించగలరు. తమ కష్టముల కొరకు మీరు ప్రార్థనలు చేయించుకోగలరు. అల్లాహ్ తఆలా మీ కష్టములను దూరము చేయును. శ్రీ కృష్ణుని, శ్రీ రామ చంద్రుని కాలములో కొనసాగిన పద్ధతుల ప్రకారమే సకలము జరుగును. కాని అనంతరం మీరు ఇహలోక ప్రేమను వీడి దేవునితో నిజమైన బంధము కొనసాగింతురనే నియమమును పాటించవలెను. వారి సందేశమును తమ ఇతర మిత్రులు, బంధువులకు అందించగలరు. అల్లాహ్ తఆలా ప్రేమను పొందుటకు అతడు సూచించిన సూత్రములను పాటించి పరమాత్మ పట్ల నిజమైన ప్రేమికులు, వినయము గల సేవకులుగా మారగలరు. అల్లాహ్ తఆలా తామందిరికి సహకరించుగాక!

ఇట్లు
మిర్జా మహ్మూద్ అహ్మద్
ఇమామ్ అహ్మదియ్యా జమాఅత్
ఖాదియాన్–జిల్లా గుర్దాస్‌పూర్
(అల్ ఫజల్ 2 ఏప్రిల్ 1936)

# సూచన

*(1) పార్వతి: ఇది శివుని సతీమణికి గల ఒక పేరు.*

*(2) సయ్యద్నా హజ్రత్ మిర్జా మషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ ముస్లిహ్ మౌవూద్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్హు ఈ వ్యాసమును మన గౌరవనీయులైన హిందూ సోదరుల కొరకు 1936 సం॥లో రచించిరి. ఏకేశ్వరుడైన దేవున్ని ఆశ్రయించి అతనితో నిజమైన బంధమును ఏర్పాటు చేసుకోవాలని వారిందులో సూచించిరి. మానవజాతిని ప్రేమించాలని, ఈ కాలములో అవతరించిన కల్కీ అవతారున్ని విశ్వసించవలసిన అవసరాన్ని కూడ ఎంతో సానుభూతితో వ్యక్తపరచిరి. ఈ వాస్యము మొదట ఒక కరపత్ర రూపములో 29 మార్చి 1936 తేదీన 'పచురించబడగా అనంతరం 2 ఏప్రిల్ 1936 తేదీన అల్ ఫజల్ (పత్రిక) లో కూడ ప్రచురించబడెను. ప్రస్తుతం దీని తెలుగు అనువాదము పాఠకులకు అందించుచున్నాము.*

*ఇట్లు*

*ప్రచారకులు*